మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :239 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 28-01-2025 పేజీలు :4 వెల : 2రూ




విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## మహా కుంభమేళాలో పుణ్యస్నానమాచరించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా..



మహాకుంభమేళాలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పుణ్య స్నానమాచరించారు. పవిత్ర స్నానం చేసిన అమిత్ షాకు సాధు ప్రముఖులు తిలకం దిద్దారు. ఆయనతోపాటు ఆయన చిన్నారి మనవడికి కూడా సాధు సంతువులు తిలకం దిద్దారు. %×జజ% చీఫ్ జై షా కుమారుడు ఈ ప్రోగ్రామ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆ చిన్నారిని సాధువులు ఆశీర్వదించారు.అమిత్ షా, తన సతీమణి సోనాల్ షా, కుమారుడు జై షా, తన చిన్నారి మనవడు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి త్రివేణి సంగమ ఘాట్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం సాగింది. ఆ తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమానికి అమిత్ షా అర్చన చేశారు. గంగామాతకు హారతి ఇచ్చారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో ఇది 15వ రోజు. ఇప్పటికే కుంభమేళాకు 13 కోట్లకుపైగా భక్తులు హాజరయ్యారు. ఫిబ్రవరి 5వ తేదీన మహాకుంభమేళాకు ప్రధాని మోదీ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు అమిత్ షా రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

2లో

# నేడే అకౌంట్లలో నగదు జమ.




తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డు జారీ పథకాలను గణతంత్ర దినోత్సవం నాడు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.. అయితే.. ఈ నాలుగు పథకాలు జీహెచ్ఎంసీ మినహా రాష్ట్రంలోని ప్రతి మండలంలోని ఒక్కో గ్రామంలో ఇవ్వాల్టి (జనవరి 27) నుంచి అమలుకానున్నాయి.. అయితే.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు రైతులు, రైతు కూలీలు ఖాతాల్లో జమ కాబోతున్నాయి. మండలానికో గ్రామం చొప్పున మొత్తం 606 గ్రామాల్లో రైతు భరోసా అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయబోతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.మొదటి దశలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు రైతులు, ప్రజల ఖాతాల్లో జమకానున్నాయి.. మొదటి దశలో భాగంగా ఎకరాకు రూ.6000 చొప్పున రైతుల ఖాతాలలో నగదు జమ కానుంది.. మరోవైపు రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయలు అందిస్తుంది ప్రభుత్వం.. ఈ మొత్తాన్ని కూడా నేటి నుంచి రైతు కూలీల అకౌంట్లలో జమ చేస్తుంది. మొదటి విడతలో 10 లక్షల మంది లబ్దిదారులకు లబ్ది చేకూరనుంది. నిన్న ఆదివారం బ్యాంకులకు సెలవు కావడంతో ఇవాల్టి నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాబోతున్నాయి. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకి రైతు భరోసా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 70 లక్షల మంది రైతులకు భరోసా నిధులు అందనున్నాయి.. సాచురేషన్ పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాల్లో మార్చి 31 లోపు పథకాలు అమలవుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

మార్చి వరకు దరఖాస్తు చేసుకునే ఛాన్స్..

కాగా.. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ మార్చి 31లోగా నాలుగు పథకాలను అందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది.. అప్పటివరకు గ్రామాల వారీగా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొంది.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామంటోన్న కాంగ్రెస్ సర్కార్, ..పొరపాటున అనర్హులకు పథకాలు అందితే వాటిని నిలిపివేస్తామంటూ వార్నింగ్ ఇచ్చింది.. పేర్లు రాని వారి మళ్లీ కొత్తగా దరఖాస్తులు సమర్పించాలని.. ఎన్ని వచ్చినా తీసుకుంటామని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. మార్చి 31 వరకు అర్హులందరికీ అకౌంట్లలో నగదు జమ అవుతుందని పేర్కొంది. ఒకవేళ నగదు జమ కాని పక్షంలో స్థానిక అధికారులను సంప్రదించాలని పేర్కొంది.

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రధాని మోదీ ఫోన్.



అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వారం రోజుల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం డోనాల్డ్ ట్రంప్‌కు ఫోన్ చేశారు. చరిత్రాత్మకమైన రెండవసారి బాధ్యతలు చేపట్టిన తన ప్రియమైన స్నేహితుడు" అని మోదీ అభినందించారు. చరిత్రాత్మకంగా రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ప్రియ మిత్రుడికి అభినందనలు' అని మోదీ ట్వీట్ కూడా చేశారు.అమెరికా అధ్యక్షుడైన నా ప్రియమిత్రుడు ట్రంప్‌తో మాట్లాడటం చాలా సంతోషంగా ఉందన్నారు. చరిత్రాత్మకంగా రెండోసారి అధ్యక్షుడైన ఆయనను అభినందిస్తున్నా. పరస్పరం రెండు దేశాల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం అంటూ మోదీ ట్వీట్ చేశారు. అలాగే ప్రపంచ శాంతి, సామరస్యం, భద్రత, ప్రజల సంక్షేమం కోసం మేం కలిసి పనిచేస్తాం' అని మోదీ తన అధికారిక ఎక్స్ (%శ%) ఖాతాలో పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఇరువురు నేతల మధ్య ఇదే తొలి సంభాషణ జరిగింది.

## ట్రంప్ సంతకంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక ట్విస్ట్



హైదరాబాద్, జనవరి 27: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతకంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు తిరగనుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో పాటు శ్రవణ్ రావులను అమెరికా ప్రభుత్వం డిపోర్ట్ చేయనుంది. అమెరికాలో వలసదారులు, క్రిమినల్ కేసులో నిందితులను ఆయా దేశాలకు అప్పగించాలని ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు రిమైండర్స్ లెటర్లను హైదరాబాద్ పోలీసులు పంపనున్నారు. ఇప్పటికే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు కోర్ట్ అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. వీరిద్దరిని ఇండియాకు రప్పించేందుకు తాజా పరిస్థితిని అనుకూలంగా మార్చుకునేందుకు పోలీస్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వీరిపై బ్లూ, రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. పాస్‌పోర్టు రద్దు, రెండు దేశాల మధ్య నేరస్తుల ఒప్పందం సంబంధించిన లేఖలను పోలీసులు మరోసారి పంపనున్నారు. ఇప్పటికే ఇద్దరిపై ఎల్ఓసీలు జారీ చేయడంతో ఇండియాలో అడుగుపెట్టగానే హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఫోన్ టాపింగ్ కేసులో ఏ1గా ప్రభాకరరావు, ఏ6 గా శ్రవణ్ రావు ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు , డీఎస్పీ ప్రణీత్ రావులను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## మీ పథకాలకు ఏ పేరైనా పెట్టుకోండి..



హైదరాబాద్, జనవరి 27: కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్..



హైదరాబాద్, జనవరి 27: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చింది. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సెలవుపై ఉండటంతో బస్‌భవన్ లోపల ఈడీ మునిశేఖర్‌కు కార్మిక సంఘాలు సోమవారం నాడు నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ బస్ భవన్ వద్దకు భారీగా ఆర్టీసీ కార్మిక సంఘాలు చేరుకున్నాయి. దీంతో బస్‌భవన్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తే డ్రైవర్ల ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ఉన్న డ్రైవర్లనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## రేవంత్ ఏడాది పాలనలో 12 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు : కేటీఆర్



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న రేవంత్ రెడ్డి హామీ నీటి మీద రాతలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన తర్వాత కూడా 12 వేల ఉద్యోగాలు దాటలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.రాహుల్ గాంధీ అశోకనగర్ వెళ్లి.. గ్రూప్స్‌కు ప్రిపేరవుతున్న అభ్యర్థులతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఉద్యోగాలు

2లో

## ఘట్కేసర్ మున్సిపల్ పాలకమండలి వీడ్కోలు సభలో పాల్గొన్న ఈటల రాజేందర్, వజ్రేష్ యాదవ్, హరి వర్ధన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి.



**ఘట్కేసర్ జనవరి 27 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పాలకవర్గ వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, విక్రం రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్చంద్ర రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, కోమ్మిడి మహిపాల్ రెడ్డి విచ్చేశారు.

మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఓటేసి గెలిపించిన వార్డ్ ప్రజలకు, ఐదు సంవత్సరాలుగా నాకు సహకరించిన నాతోటి వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రెండుసార్లు జాతీయ అవార్డు పొందుటకు ఎంతగానో సహకరించిన పారిశుద్ధ కార్మికులకు మున్సిపల్ అధికారులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా నా వెంటే ఉండి నన్ను ప్రతి సమస్యను ఎలా ఎదుర్కోవాలో నేర్పించి నాకు వెన్నుదన్నుగా ఉన్న నా భర్త ముల్లి జంగయ్య యాదవ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, నేను ఇక్కడ నిల్చున్న అంటే దానికి ప్రధాన కారణం నా భర్త అని చెప్పారు. పదవి ఉన్నా లేకపోయినా ఘట్కేసర్ ప్రధాన సమస్య అయిన రైల్వే వంతెన పూర్తి చేసే వరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నా ఐదేళ్ల ఈ పాలనలో నాకు సహకరించినటువంటి ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, టీఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు, విలీనమైన గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ శ్రీనివాస్ రెడ్డి





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** మున్సిపాలిటీల పాలక వర్గం పదవీకాలం ముగిసినందున ప్రభుత్వం ఎస్. శ్రీనివాస్ రెడ్డి (ఎడిఎంఏ), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %హా/శీ% ఎండి,ఎమ్మార్ డి సి ఎల్ హైదరాబాద్ గారిని పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లు మరియు పోచారం మున్సిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ ఉత్తర్వులను అనుసరించి ఎస్ శ్రీనివాస్ రెడ్డి (ఎడిఎంఏ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %హా/శీ% ఎండి ఎం ఆర్ డి సి ఎల్ హైదరాబాద్ సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు.
మున్సిపల్ కమిషనర్లు టీఎస్ విఎన్ త్రిలేశ్వర్ రావు, జి రామలింగం , కె వీరా రెడ్డి మరియు అధికారులు అధికారికంగా కలిశారు

## లిఫ్ట్ తో వృద్ధులకు, మహిళలకు మేలు : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ సర్కిల్ ప్రధాన కార్యాలయంలో రూ. 29.80 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టిన కార్యాలయం మరమత్తులు,నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ను సోమవారం పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై డీసీ మోహన్ రెడ్డి , కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి , ఉప్పలపాటి శ్రీకాంత్ , జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేశారని, ఆఫీస్ పని కోసం వచ్చే మహిళలకు ,సీనియర్ సిటిజన్ వాళ్ళ సౌకర్యార్థం లిఫ్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ కివిఎస్ రాజు, డీఈ శ్రీ దేవి, డీఈ దుర్గాప్రసాద్, ఏఈఈ లు ప్రశాంత్, ప్రతాప్, ప్రశాంత్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ,జనార్దన్ రెడ్డి, అక్బర్ ఖాన్,భవాని, అనిల్, నరేందర్ బల్లా, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రాజకీయ యుద్ధ భేరిని విజయవంతం చేయండి.....గౌడ జెఏసి నాయకులు




**కాజిపేట్ జనవరి 27 నమస్తే హైదరాబాద్**
ఫిబ్రవరి 2న లక్ష మందితో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు గౌడ సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని,ఆ సభకు గౌడులందరు మోకు ముస్తాదులతో తరలి వచ్చి యుద్ధభేరి మోగిద్దాంమని గౌడ జెఏసి నాయకులు తెలిపారు. కాజీపేట మీడియా పాయింట్ లో సోమవారం తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జేఏసి నాయకులు బొనగాని యాదగిరిగౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, గట్టు నరేష్ గౌడ్ మార్క రవి గౌడ్ లు మాట్లాడుతూ బీసీలలో మన వంతు మనము సాధిద్దాం.. యుద్ధభేరికి నాంది పలుకుదాం,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వారసుల సత్తా చాటుదాం. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప.. జనం మనది,బలం మనది ఏకమైతే జయం మనదేనని,గౌడ సంఘాల జేఏసీ పిలుపునిస్తుందని, "చలో గౌడ చలో వరంగల్" అని గౌడ సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత రమేష్ గౌడ్,పులి మోహన్ గౌడ్,బుర సురేందర్ గౌడ్, బొల్లికొండ యాదగిరి గౌడ్,వడ్లకొండ రమేష్ గౌడ్,తీగల భారత్ గౌడ్, వల్లల గంగాధర్ గౌడ్, మేడం రాజేందర్ గౌడ్, క్రాంతి గౌడ్,జగన్ గౌడ్,రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తేజస్ 2 కే 25 - రెడీ టు విట్నెస్ ఆఫ్ వండర్స్ ఆఫ్ ఇంజనీరింగ్



**పోచారం జనవరి 27 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో తేజస్సు 2%ౕ%25 ఇంజనీరింగ్ ఎక్స్పోనీ ప్రదర్శించిన అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల.
ఎక్స్పోనీ డాక్టర్ ఎస్ గ్లోరీ స్వరూప, డైరెక్టర్ జనరల్ ఎన్ ఐ ఎం ఎస్ ఎం ఈ, భారత ప్రభుత్వం. తెలంగాణ ప్రభుత్వ మాజీ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత టౌటం, టెక్నిక్ ఎఫ్ఎం సి కంట్రీ హెడ్ అర్జున్ కుమార్ రూమల్ల, సీఈఓ శ్రీమతి నీలిమ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ అర్చన మంత్రి స్కూల్ డీన్ డాక్టర్ విజయకుమార్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ యూపీ దేశాయ్ యూనివర్సిటీ చాన్సలర్ బాలాజీ ఉట్ల వైస్ చైర్మన్ సమక్షంలో ఎక్స్పో ప్రారంభించబడింది.
తేజస్ టూకే 25 కి గాను 600 దరఖాస్తులు అందుకోగా వాటిలో 223 ఆవిష్కరణలు కొత్త భవనాలతో ఆలోచనలతో ఉన్నాయని ఎంపిక చేయబడ్డాయి.
గత ఏడాది జరిగిన మొదటి ఎడిషన్లో 160 ఆవిష్కరణలు అందులో 30 పేటెంట్ల కోసం దరఖాస్తు చేసుకున్నామని 9 పేటెంట్ లభించే అవకాశం ఉందని తెలిపారు.
ఈ ఎక్స్పో కి 30 ప్లస్ ప్రభుత్వ పాఠశాల నుండి సుమారుగా 1600 మంది విద్యార్థులు సందర్శించారని తెలిపారు.




విద్యార్థులకు ప్రతి ఒక్క ఆవిష్కరణను వివరించి వారి యొక్క ప్రశ్నలను నివృత్తి చేస్తూ కొత్త ఆలోచనలకు నాంది పలకాలని ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది.
భారతదేశంలో ఇన్నోవేషన్ లాండ్స్కెట్ అనే అంశంపై ప్యానల్ చర్చ జరగగా, పానల్ లిస్టులో ఒకరైన అర్జున్ రూముల్లా మాట్లాడుతూ ఆవిష్కరణ అనేది ఆవిష్కరణ అది వినూత్నంగా కొత్త ఆలోచనలు ఉన్నంతవరకు (అవుట్ ఆఫ్ ది బాక్స్, థింకింగ్ ఉన్నంతకాలం)మంచిది. పానలిస్ట్ డాక్టర్ శాంత మాట్లాడుతూ పొదుపుగా ఉండే ఆవిష్కరణ లేదా వేరే ఇతర ఆలోచన ఏవైనా మంచిమని అన్నారు, పొదుపు ఆవిష్కరణలు ఆర్థికంగా వినియోగదారులకు తయారీదారులకు సాయపడతాయని అన్నారు.
విద్యార్థులు ఈ ఎక్స్ పో అనంతరం మాట్లాడుతూ తమకు సైన్స్ పై అవగాహన పెరిగిందని కొత్త ఆలోచనలు మన సమాజానికి ఎంతో అవసరమని అని అన్నారు

## నిరుద్యోగులకు ఇంటరవ్యూలు

**(నమస్తే హైదరాబాద్)**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు తేథి 29-01-2025 ఉదయం 11:00 గంటలకు, జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, రూమ్ నెంబర్ %ఖీ%8, మొదటి అంతస్థు, జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యము,న్యూ కలక్టరేట్, యాదాద్రి భువనగిరి జిల్లా యందు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుంది. ఈ ఇంటర్వ్యూలలో %వీజుణ్రూఖూ% హైదరాబాద్ వారు పాల్గొనగా 220 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీమతి పి. సాహితి గారు తెలిపారు

# కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డికి ఘనంగా సన్మానం

## దిగ్విజయంగా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి పీర్జాదిగూడ ప్రథమ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మరియు కార్పొరేటర్లను సన్మానించిన మున్సిపల్ కమీషనర్.....





**మేడిపల్లి ( నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ప్రజా సేవకుడిగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ 25వ డివిజన్ ని అభివృద్ధి చేసి ప్రజలందరికి సేవ చేసి విజయవంతముగా అయిదు సంవత్సరాల పదవి కాలం ముగియడంతో మున్సిపల్ కార్యాలయం లో కమీషనర్ హరిశంకర్ రెడ్డి గారిని సన్మానించి, షీల్డ్ మరియు శాలువాతో సత్కరించడం జరిగింది..ఈ కార్యక్రమం లో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ,బి ఆర్ ఎస్ నాయకులు మహేష్,మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాదియాజావీద్ ఖాన్ ,రవీందర్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, జవహర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మాజీ వైస్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్యను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఘట్కేసర్ జనవరి 27 (నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ గా ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ వారి నివాసంలో ఈరోజు ఘనంగా సన్మానించిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాల యాదవ్, ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ చేసిన మంచి పనులన్నీ జనాల్లో ఉండిపోతాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, యూత్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ యూత్ మాజీ ప్రధాన కార్యదర్శి కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ అశ్రఫ్ అలీ, సేవాదళ్ అధ్యక్షులు రత్నం రాజు తదితరులు పాల్గొన్నారు.


# పీర్జాదిగూడలో ఐదేండ్ల ఆదర్శ పాలన....

- సభ్యులందరి సహకారంతో సమగ్రాభివృద్ధి...
- ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు... తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- పాలక మండలి సభ్యులను సన్మాణించిన కమీషనర్ త్రిలేశ్వర్ రావు



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ గా భవిష్యత్ తరాలకు ఆదర్శ పాలన అందించామని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి,మధుసూదన్ రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు నాజియా జావీద్ ఖాన్ లను కమీషనర్ త్రిలేశ్వర్ రావు ఘనంగా షాలువాతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కు ప్రత్యేక స్థానం ఉండేలా బాధ్యతలు స్వీకరించిన నాడు రాజ్యాంగంపై చేసిన ప్రమాణం మేరకు నిజాయతీగా.. అవినీతికి ఆస్కారం లేకుండా సభ్యులందరి సహకారంతో పాలన చేశామన్నారు.పదవి చేపట్టిన మొదటి సంవత్సరంలో కోవిడ్ మహమ్మారి వ్యాపించడంతో నగర ప్రజలకు అండగా నిలిచి రెండు పర్యాయాలు కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి భరోసా కల్పించామన్నారు.నగరంలో ఎన్నడూ లేనివిధంగా వరదలు ముంచేత్తడంతో అనేక కాలానీలు నీట మునిగిన సందర్భంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పీర్జాదిగూడ,బోడుప్పల్ కార్పొరేషన్లకు ఎస్ఎన్డిపీ ద్వారా రూ.110 కోట్లను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. పీర్జాదిగూడ కమాన్ నుండి పర్వాతాపూర్ వరకు 4లైన్ల రోడ్డు విస్తరణ కొరకు %ఎవీణూ% ద్వారా సుమారు రూ.26 కోట్ల నిధులను సమకూర్చుకొని నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి.సుమారు రూ13.5కోట్లతో పీర్జాదిగూడ చెరువును మినీ ట్యాంక్ బండ్ మాదిరి అభివృద్ధి చేయడం ద్వారా నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం సంతోషాన్ని కలిగించిందన్నారు.నగరవాసుల దాహార్తిని తీర్చడం కొరకు గతంలో నిర్మించిన 40 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లకు అదనంగా సుమారు 90 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన నూతన రిజర్వాయర్లు,మంచి నీటి సరఫరా కొరకు నూతన పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా భవిష్యత్లో నీటి సమస్యకు పరిష్కారం లభించునుంది.పేద,మధ్యతరగతి మహిళలు,నిరుద్యోగ యువతీయువకుల కోసం సెట్విన్ సెంటర్ ఏర్పాటుతో నైపుణ్య శిక్షణ పొంది మెరుగైన ఉద్యోగం,స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. రూ.7.5కోట్లతో సమీకృత శాకాహార,మాంసాహర మార్కెట్,స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణం లో భాగంగా ఐటీసీ సహకారంతో %ఔశీఔ% కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.4.5 కోట్లతో సమీకృత వ్యర్థాల శుద్ధీకరణ పార్క్ ను అభివృద్ధి చేసి తడి,పొడి,హానికారక చెత్తను వేరుచేసి సంపద సృష్టించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సమీకృత హిందూ,ముస్లిం,క్రిస్టియన్ల వైకుంఠదామం అభివృద్ధిచేసి ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిపామన్నారు. పార్కుల అభివృద్ధి,సిసి రోడ్లు,భూగర్భ డ్రైనేజి,మంచి నీటి సరఫరా,వీధి దీపాలు, సిసి కెమెరాలు,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,బస్తీ దవాఖానాలు,వీధికుక్కల నియంత్రణ కోసం అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ వంటి మెరుగైన మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు ప్రభుత్వం అందించిన ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర,జాతీయ స్థాయిలో ఉత్తమ నగర పాలక సంస్థగా అవార్డులు దక్కించుకోవడం ఆనందాన్ని కలిగించిందన్నారు. భవిష్యత్ తరాల పాలకులు ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో ఐదేళ్లు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా.. సమన్వయంతో పాలన సాగించామన్నారు.ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రులు కేటీఆర్,చామకూర మల్లారెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్లోనూ.. ప్రజలకు సేవ చేసేందుకు సదా అందుబాటులో ఉంటామన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి




**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ డీసీ శ్రీ మోహన్ రెడ్డి , కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులతో కలిసి పాల్గొని %ూూజ% చైర్మన్ గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పలు కాలనీ వాసుల నుండి వచ్చిన వినతి పత్రాలను పరిగణలోకి తీసుకొని అత్యవసర పనుల పై తక్షణమే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదు పై స్పందించాలని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని అన్నారు.పలు కాలనీల నుండి కాలనీ వాసులు వచ్చి నేరుగా ప్రజావాణి లో వారి సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగినది. కొన్ని కాలనీలలో రోడ్లు, డ్రైనేజి, వంటి సమస్యలను వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నారు అని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమగ్ర , సంతులిత అభివృద్ధి లో భాగంగా ప్రతి డివిజన్ల లో మౌళికవసతుల కల్పన కొరకై ప్రతి డివిజన్ లో అవసరమైన ప్రతిపాదనలు తీసుకోవడం జరిగినది అని,పనులు త్వరిత గతిన చేపట్టాలని, అత్యవసర పనుల ను గుర్తించి,ప్రథమ ప్రాధాన్యత గా పనులు గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేసిన ఎమ్మెల్యే గాంధీ అదేవిధంగా అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతి పై సమీక్షా జరపడం జరిగినది. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని %ూూజ% చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ కెవిఎస్ రాజు, డీఈఈలు శ్రీ దేవి, దుర్గాప్రసాద్, ఏఈఈలు ప్రశాంత్, ప్రతాప్, ప్రశాంత్, ఏ ఏంఓ హెచ్ రవి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ,జనార్దన్ రెడ్డి,నాగరాజు, ఓ వెంకటేష్ అక్బర్ ఖాన్, పోషయ్య,భవాని, అనిల్, నరేందర్ బల్లా,యూసఫ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లయన్ హరికృష్ణ రెడ్డి సహకారంతో విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ అందజేత

**దేవర్పుల(నమస్తే హైదరాబాద్ ):**

దేవరుప్పుల మండల లైన్స్ క్లబ్ లయన్ హరికృష్ణ రెడ్డి ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ రేవూరి రమణారెడ్డి సహకారంతో ఎగ్జామ్ ప్యాడ్లను దేవరుప్పుల మండల కస్తూర్బా గాంధీ పాఠశాలలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్లను విద్యార్థులకు అందజేసిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఈదునూరి నరసింహారెడ్డి,గోలి పెద్ద ఉప్పల్ రెడ్డి,పట్టాభి రామ్ రెడ్డి,ఈదునూరి వీరారెడ్డి, రాజు,చిన్న ఉప్పల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కిరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 28-01-25 (4).pmd 4 1/28/2025, 5:06 AM